కథానిక

రచ్చకెక్కిన రహస్యం

భారతి

ప్రతి శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఆఫీసునుంచి ఇంటికి రాగానే కాఫీ, టిఫెనూ సేవించి, "రాత్రితిరిగి వచ్చేటప్పటికి ఆలస్యం కావచ్చు. నువ్వుమాత్రం నా కోసం కాచుక్కూచోక భోజనంచేసి పడుకో" అని శ్రీమతితో చెప్పి వెళ్లేవాడు పద్మనాభం. దారిలో చిట్టాట స్నేహితుడు రాఘవరావు ఇల్లు అతనిని కూడా పిల్చుకుని భాస్కర్‌యిల్లు చేరేవాడు ఇంతలో మిత్రుడు గోపాలరావు కూడ అక్కడికి వచ్చి వాలేవాడు నలుగురూ పేకాట మొదలు పెట్టేవారు

ఒక్కక్కసారి శనివారం సాయంత్రం ప్రారంభమైన ఆట ఆదివారం ఉదయం ఏడెనిమిది గంటలవరకు కొనసాగేది. ఆటగాళ్ళకు నక్కతమలపాకులు, మంచినీరు రెడిచేసి వుంచే బాధ్యత భాస్కర్ శ్రీమతిది

భాస్కర్ పేకాటలో పడ్డాడంటే అన్నం విషయం కూడ మరిచిపోయేవాడు అటువంటి రోజులలో భాస్కర్ భార్య వస్తు పడుకునేది

వాడు శనివారం

అలవాటు ప్రకారం పద్మనాభం రాఘవరావు ఇల్లు చేరాడు సాయంత్రం మూడున్నరకు ఇంకా రాఘవరావు రెడి కాలేదు

"ఏమోయ్! ఇంకా తయారు కాలేదే?" అనిఅడిగాడు 'కీ' ఇచ్చిన బొమ్మలా ఎగిరి పడ్డాడు వెంటనే రాఘవరావు "ఇంకా నేను వాడి గుమ్మం తొక్కలేదనుకున్నావా? పడుకునుప్పుడో ఏమో? మర్యాదగా వుంటేనే మర్యాద—వెధవ పదిహేను రూపాయలు ఇవ్వలేదని యింత పని జేస్తాడా? — నేనసలు దాని మాటే మర్చిపోయాను నేరుగా అడిగితే ఇస్తేనూ?—"

పద్మనాభునికి తలా తోక బోధపడలేదు

"అసలేం జరిగిందో చెప్పవయ్యా"

"చెప్పటం ఎందుకు? ఈ ఉత్తరం తడవి చూడు" అని ఒక కార్డు అందిచ్చాడు

ఇలా వున్నదగదులో

నువ్వు భాస్కర్‌కు పదిహేను రూపాయలు బాకీవున్న సంగతిమరచిపోయావు. ఆ డబ్బు తిరిగి ఇవ్వనందువల్ల అతను ఎంతో బాధపడుతున్నాడు భాస్కర్ మంచివాడు గనుక సరి పోయింది ఈ ఉత్తరం అంది వెంటనే భాస్కర్‌కు యివ్వవలసిన డబ్బు యిచ్చివేయి ఇదే నీకు నా పలుకు.

నీ శ్రేయోభిలాషి.

ఆకాశ రామన్న.

చదివావు కదా! ఎలా వుంది?ఇటువంటి ఆకాశరామన్న ఉత్తరాలువ్రాస్తే గాని మనం డబ్బు యిచ్చే విధంగా లేమని అనుకొని వుంటాడు ఎంత చవకైన ప్లాను వేశాడో చూడు" అని రెచ్చిపోయాడు రాఘవరావు

"భాస్కరే లాకాడని ఎలా అనుకుంటాము? ఇంకేవరైనా బాసి ఉండవచ్చుగదా?"

"విల్లేదు ఎందుకంటే నేనతనిదగ్గర పదిహేను రూపాయలు పుచ్చుకున్న సంగతి మూడో మనిషికి తెలీదు".

"పోనీ ఆ డబ్బు అతనికి యిచ్చేస్తే సరిపోదూ?

"ఇవ్వక మింగేస్తానుటయ్యా! వెధవ పదిహేను రూపాయలు - వుండి జీతాలు అందటంతోముందు అతని డబ్బు అతని మొహాన పడేస్తాను. ఇక వాడికి వాడి స్నేహానికి సమస్తమూ".

పద్మనాభం అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.

స్నేహితుల రాకకోసం ఎదురు చూస్తున్న భాస్కర్. గోపాలరావు లిద్దరూ పద్మనాభం ఒక్కడేరావటం చూసి "రాఘవ రాలేదా?" అని అడిగారు.

"రానని మాత్రం చెప్పాడు కారణం తెలీదు — నాకు కూడా బజార్లో కొంచెం పనుంది ఇవ్వాలికి గాలేను రేపు పొద్దుట కావాలంటే వస్తాను" అన్నాడు పద్మనాభం

గోపాలరావ్, "ఇక నేను మాత్రం ఎందుకూ! ఇంటికివెళ్తాను రేపేకలుసుకుందాము" అని వెళ్లిపోయాడు

పద్మనాభం అక్కడే గోపాలరావు వెళ్లేవరకు నిలుచుని. భాస్కర్‌తో, "ఏమిటోయ్ అంతగలభా అయింది?" అని అడిగాడు

భాస్కర్ అర్థంకానట్టు, నొసలు ఎగరేశాడు

"రాఘవ నీకు పదిహేను రూపాయలు బాకీవున్నాడా?"

"అవును ఇప్పుడు ఆ విషయం ఎందుకొచ్చింది?"

"ఆ డబ్బు కావాలని నువ్వే దో ఆకాశరామన్న ఉత్తరం రాశావట కదూ!"

గోపాలరావ్ ఆశ్చర్యపడ్డాడు.

"భాస్కర్ ఇటువంటిపనిచేస్తాడని కలలోకూడ అనుకోలేదు. ఈ ఉత్తరాలు వాడేరాశాడు. సంశయంలేదు నేనుకూడా వాడిదగ్గర అప్పుడప్పుడు రెండూమూడు అప్పు తీసుకున్నాను. వాటికోసం ఈ దొంగమార్గం అవలంబించినట్టుంది. మనశని వొదిలించుకోవాలని ఇలా పన్నాగం పన్నివుంటాడు"

"నువ్వూ వాడికి బాకీ ఉన్నావా? ఐతే సందేహంలేదు ఈ ఉత్తరాలు వాడే రాశాడు బ్రదర్! వాడి డబ్బు వాడికి పారెయ్ ఎందుకి గొడవంతా."

"పారెయ్యక యింకా ఆలస్యం చేస్తానా! ఈ ఏడుపేదో ముందే పీడ్చివుంటే ఏనాడో అడబ్బు యిచ్చివుండేవాణ్ని" అన్నాడు గోపాలరావు

మరునాడు గోపాలరావుకు మరో ఆకాశరామన్న ఉత్తరం వచ్చింది

"నువ్వు ఒక మూర్ఖుడివి భాస్కర్‌ను గురించి వ్రాసిన ఉత్తరం పద్మనాభానికిచూపించావెందుకు? ఇంకైనా జాగ్రత్తగా నడచుకో నీ మేలుకోరే ఆకాశరామన్న"

గోపాలరావు ఆలోచించాడు

తను పద్మనాభానికి ఉత్తరం చూపించినసంగతి ఎవరికీ తెలీదు అయితే ఆకాశరామన్నకు ఎలా తెలిసింది?—వెంటనే అసలు విషయం స్ఫురించింది పద్మనాభమే ఈ ఉత్తరాలు వ్రాస్తున్నాడని నిశ్చయం చేసుకున్నాడు ఈ విషయం భాస్కర్‌కు చెపుదామని బయల దేరాడు

భాస్కర్ ఇతని రాకకు ఎదురు చూస్తున్నట్టు "ఏం గోపాల్! నువ్వూ వాళ్ళ యిదరితో కలిశావన్నమాట! ఇచ్చిన డబ్బు అడిగితే తప్ప వచ్చిందా! 'అడిగితే డేంజర్!' అంటూ బెదిరింపులేఖలు రాస్తారా! ఇదుగో—మీ ముగ్గురు కాదు మీ లాంటి మరో ముప్పయ్‌మంది ఎదురు తిరిగినా భయంలేదునాకు ఏమనుకుంటున్నారో?"

గోపాలరావు తల తిరిగినంతపని అయింది

"అదేకదోయ్ భాస్కర్! నీకూ ఆకాశరామన్న ఉత్తరాలు వచ్చాయా?"

"భేష్! నీకూ వొచ్చాయా అని అడగడంలో నీ ఉద్దేశం నాకు తెలుసు ఇలా చూడు." అని ఒక కార్డు చూపించాడు

"గోపాలరావు, పద్మనాభంల విషయంలో జాగ్రత్తగా ప్రవర్తించు రాఘవరావును అవమానించినట్టు వాళ్ళను కూడ అవమానించాలని అనుకుంటున్నావేమో? గోపాలరావుకు ఇచ్చిన డబ్బు మళ్లా అడగడం నీకు శ్రేయస్కరం గాదు.అది గావా డేంజర్!!

— ఆకాశరామన్న"

"ఇందులో ఏదో కిటుకువుంది నాకు కూడ రెండు ఉత్తరాలు వచ్చాయి. వ్రాత ఒక్కలాగేవుంది. ఇవి పద్మనాభమే రాశాడని నాకు అనుమానం."

"నేను నీకు అప్పు ఇచ్చిన విషయం నేనే మర్చిపోయాను. పద్మనాభానికి ఎలా తెలుసు?"

"నేనే నోరుజారి చెప్పాను,"

"ఓహో! నాకు ఉత్తరం రాయమని కూడ నువ్వే చెప్పావన్నమాట"

"భాస్కర్! నువ్వు అనవసరంగా మాట్లాడకు నువ్వు రాఘవరావుకు ఉత్తరం రాసినట్టు నేనూ రాస్తాననుకున్నావేమిటి? ముష్టి ఏడురూపాయల కోసం ఈఏడుపు ఇదుగో తీసుకో!" అని జేబులోంచి ఏడు రూపాయలు తీసి ఇచ్చాడు.

"మీరుబ్బు వద్దు స్నేహమూవద్దు ఒకడు చెప్పిన మాటలు మరొకడి దగ్గర వూదే వెదవల్ని చూస్తే నాకు మంట మీకొక నమస్కారం ప్లీజ్ డోన్ట్ కమ్ హియర్ ఫ్రమ్ టుడే"

"ఇదీ మన మంచికే" అనుకుంటూ ఇంటిదారి పట్టాడు గోపాలరావు

భాస్కర్ భోజనం చేస్తుండగా అతని శ్రీమతి "ఈ రోజుకోసం ఎన్నాళ్లనుంచి ఎదురు చూస్తున్నానోమీకేం తెలుసు? మీ స్నేహితులూ, చిట్టాట పిచ్చిలో పడి నేననలు ఐతికి వున్నానన్న విషయమే మీకు గుర్తుండేదికాదు ఎన్నిరోజులు మీకోసం కాదుకుని భోజనం చేయకుండా పస్తుపడుకున్నానో ఆలోచించారా?"

"అవునురాజ్యం! నువ్వు చెప్పింది అక్షరాల నిజం బుద్ధివచ్చింది ఇక మీదట వాళ్లను ఇక్కడికి రావొద్దని ఖచ్చితంగా చెప్పేశాను

"మంచి పని చేశారు ఆకాశరామన్న ఉత్తరాలు రాసినవాణ్ణి తిట్టారు కాని వాడు మన మంచికే చేశాడు ఏమంటారు?" అంది భాస్కర్ భార్య రాజ్యలక్ష్మి

భాస్కర్ నవ్వుతూ, "నిజమే రాజ్యం!" అన్నాడు

కథ ఇంతే ఒక్కమాట ఇక్కడ మీకు చెప్పవలసి వుంది. అడ దాని నోట నువ్వు గింజ దాగదని మన పెద్దలు అంటారు. అయితే ఆకాశరామన్న లేఖలు ఎవరు రాసినది పద్మనాభం భార్యకానీ, భాస్కర్‌భార్య కానీ తమ భర్తలకు కూడ తెలియనీకుండా రహస్యంగా వుంచారన్న విషయం ముమ్మాటికీ నిజం!

[ఏనాడో చదివిన ఒక తమిళ రచన ఈ కథకు ఇతి వృత్తం—]

గులాబీలు- 3

కొత్తబాట

ఉపన్యాస

ఉదయ కిరణాలు వైతాళిక గీతంగా యుగ సంధిలో కనులు విచ్చి చూచేసరికి 'కొత్తబాట' కనిపించడం ఆశ్చర్యమే అయినా అసహజం కాదు. ఉదయ కిరణాలు జీవితాన్ని యథాతథంగా చూపించాయి అవి కిరణాలు కనక వెలుగును వెలుగుగా, నీడను నీడగా చూపగలిగాయి. యుగ సంధి అటువంటిది కాదు ఉదయాస్తమయాలలోమలకు పూర్వరంగంలో ఉండే చీకటను. ఆ చీకట్లలో మిరుమిట్లు గొలిపే మెరుపులను, మేఘరహితాకాశంలోని నక్షత్రాలను చూపుతూ, అనంతరకాలంలోని ఎండను దాని తీవ్రతను, సంధ్యాకాలాన్నీ, వెన్నెల నవ్వుల రాత్రినీ చూపాయి ఇప్పుడు మన ప్రయాణం "కొత్తబాట"మీద "ఉదయకిరణాలు" "యుగసంధి" అయా రచయితల ప్రథమ ప్రసవాలు- కొత్తబాట కాన్పు కొత్తదేగాని తొలికాన్పుమాత్రం కాదు అందుచేత సాహిత్య శాస్త్రకోవిదులు ఈనాడు వెలువడేపుస్తకాలను అవలోకించి కొన్నికొన్ని సిద్ధాంతాలిచ్చి ప్రతిపాదించి అయాసిద్ధాంతాలను"వాద" రూపంతో అవిష్కరింపజేసి అయా వాదాల క్రింద కొన్ని కొన్ని పుస్తకాలను చేరుస్తున్నారు పూర్వకాలంలో పురాణాలనీ ఇతిహాసాలనీ, కావ్యాలనీ అన్నట్లే యీ నాడు కథలనీ నాటకాలనీ, నవలలనీ అనుకుంటే చాలు ఈ మూడు వర్గాలలో మళ్ళీ ఏ ఏ వాదాలకు ఏ ఏ పుస్తకాలు సమ్యంగా నడిచాయి అని మీ మీ సంచుకోవడం వాదమార్గోపజీవికి సంతోషం కావచ్చు కాని ఆనంద వాంఛాబద్ధ హృదయాలకు అవసరం కాదు

కాదు కనక—

చరాచర జగచ్చక్ర పరిభ్రమణానికి ఒకానొక చిచ్ఛక్తి అవశ్యమని భావించి దానిని "ఖోరజీయాన్ మహతో మహీయాన్" గా అభ్యూహించి తచ్ఛబ్దంతో నిర్దేశించిన ద్రష్ట ఎంత మహోదాత్తుడో కర్కశ, క్రూర, కశ్మల జీవితానికి సుకుమార సుందర సుఖాన్ని ప్రసాదించిన వాడు అంతటివాడే హేతువాదం దెబ్బతిన్నచోట పరమేశ్వర భావం అశ్వాసన నిచ్చినట్లే దుఃఖదంష్ట్రలలో నలిగిపోయే వాడికి సుఖ స్పర్శ తృప్తినిచ్చి జీవిత ప్రబంధంలో నూతనాశ్వాసాన్ని వ్రాయిస్తుంది.

జీవితం సుఖమయమని భావించడం ఎంత భ్రమయో దుఃఖమే జీవితమనుకోవడంకూడా అంతే మాయ ఈ ద్వంద్వ సమ్మేళనమే జీవితం

జీవితంలో సుఖం క్షణాలు మాత్రమే, దుఃఖమో — ఘడియలూ, రోజులూను ఈ ఘడియలూ రోజులూ అక్షణంకోసం సడుస్తాయి;ఆ మధుర స్మృతి క్షణంతో గడుస్తాయి ఇదీ "కొత్తబాట"లో రచయిత నిర్దేశించిన నది. ఇంతటి అంశాన్ని వాచ్యం చెయ్యకుండా సడపరంలో ఉంది కౌశలం.

"బడే చౌడీలో నిలబడ్డాడు సత్యనారాయణమూర్తి బస్సుకోసం" అని ప్రారంభంకావాలి నవల

గాని రచయిత అంత సిమితంగా చెప్పదలుచుకోలేదు కనక.

"హైదరాబాద్ నగరంలో జూన్ నెలలో ఒక నాటి సాయంకాలం నెంబరు సెవెన్ బి బస్సుకోసం ఆర్ టి డి బస్సు స్టాపువద్ద సత్యనారాయణమూర్తి నిలుచున్నాడు అతడు నిలుచున్న ప్రదేశాన్ని 'బడే చౌడీ' అంటారు"- అని ప్రారంభించాడు

ఇతి వృత్తాన్ని ఏవిధంగా నిర్వహింప దలుచుకున్నది ప్రారంభంలోనే సూచించడం సామాన్య విషయం కాక పోయినా అసమాన్యమూ కాదు

కాదు కాని — సహృదయుల కదికొంత రుచికరముగా ఉంటుంది ఈ రుచిని చివర వరకూ చూపుతూనే వచ్చాడు రచయిత అందుచేత కొంత వెగటును పించక పోదు అనిపించినా పోదు అనిపించినా అఖరున అనూయకురాలి హృదయం చిరునవ్వుతో "ఇంకా నిద్రేనా, చూడండి- తెల్లవారింది" అనడంతో రచయితతో పాటు పాఠకుడు కూడా నునువెచ్చని వెలుగు నవ్వుతో విడుస్తాడు పుస్తకాన్ని అంతవరకూ పాఠకుడు నిద్రపోడు కాని, నిద్రకు మించిన మత్తు వాచతో చూస్తుండాడు బడేచౌడీ'లో కనిపించిన సత్యనారాయణ మూర్తి వైపు.

"ప్రేయసి కానిమ్ము,లేక
ప్రియజననియొ, సోదరియో
పురుషుని జీవితమున నొక
పొలతి తోడు ప్రోత్సహము"

అంటాడు 'పణవిపణి' లో కవి. పొలతి తోడున్నంత కాలం సుఖంగా ఉన్న మూర్తి మళ్ళీ పొలతి దొరికే వరకూ నిరుత్సాహి నిరసాలతోనే ఉంటాడు మొదట మూర్తిని కనిపెట్టి కూపాడుకుంటూ వచ్చిన వ్యక్తి అతని అక్కయ్య సరోజిని అమె లేచిపోతుంది ఇంట్లోంచి లేచి పోయి సుఖంగా సంసారంచేసుకుంటూ చేసుకుంటున్న రోజులలో కథ ప్రారంభమవుతుంది మూర్తి బస్సులో ఆమెను చూశాడు బస్సు దిగేశాడు.

మళ్లీకలయికస్వగృహంలోనే తల్లికురణించాక అప్పుడు కూడా ఆ మెను పలకరించడు పట్టించుకోకుండా వెళ్లిపోయింది సరోజిని. ఇంకోసారి అప్తుడయిన పరంధామయ్య గారి యింటిదగ్గర కలుస్తాడు నాకు అక్కయ్యే కాదంటాడు కానీ - విధి ఎదురుతిరగడం వల్ల — అమెదగ్గరికే వెళ్లినప్పుడు అమె ఎదురుతిరుగుతుంది అదీభయానకరమణీయభావన ఈలోగా వసుధ వైకుంఠాచార్లు ఇద్దరు ప్రవేశిస్తారు జీవితానికి ప్రక్కగా, అడ్డంగా, అడ్డంగావచ్చిన వైకుంఠాన్ని పద్దల్పు కోవడమనేది మూర్తి చెయ్యలేని పని అపనివసుధ చేయిస్తుంది చివరకు సరోజిని రంగప్రవేశంచేసి మా సత్యం నిజంగా చిన్నపిల్లవాడిలాటివాడు మీకూడా తెలుసును ఒంటరిగా ఉంటే జీవితాన్ని నమస్యలను యెదుర్కోలేడు వాడికి తెలివిగల పిల్ల అసరాఉంటే తప్ప సుఖంగా జీవించలేడు" అని చెప్పి 'వసుధ వాడిజీవితానికి వెలుగు నివ్వగలదు" అనటంతో అందరికి ఆనందం కలుగుతుంది.

వసుధ తనకు తోడుంటుందని తెలియగానే మూర్తి హాయిగా నిద్రపోగలిగాడు 'ఎంత నిశ్చింతగా నిగ్రపోతున్నాడో" అని వసుధ కానీఅన్నది రచయితే అంతవరకూ గజగజలాడుతునే ఉన్నాడు జీవితాన్ని గురించి సర్వసాధారణంగా తమకు ఇష్టమైన వానియందు వైముఖ్యాన్ని ఎగుటివారి ముందు ప్రదర్శించడం నారీ సహజలక్షణం ఈ లక్షణాన్ని చివరవరకూ వసుధలో చూస్తూనే ఉంటాము సరోజిని ఒకే ఒక్కచోట ప్రదర్శిస్తుంది ఆ ప్రదర్శించినచోట పాఠకుడు అరుణదృక్కులుకాదు ఆమెపై ప్రసరించేది, భయాన్ని తనలో నింపుకుంటాడు కాని సరోజిని అసలు రూపం అదికాదు. తమ్ముడిమీద వివరీతమైన మమకారమున్నదామెకు.

మరణంవైపు

నవలికలో రెండుమూడు పాత్రలు నిష్క్రమిస్తాయిజీవితవలయంనుంచి. ఈ విషవలయం నుంచి అని నిష్క్రమించేటప్పుడు కరుణను జాలువాడంలో రచయిత కుశలంగా నడిపాడు కథాన్ని. అందరికంటె తండ్రి మరణాన్ని చూపడంలో పాఠకుడి హృదయాన్ని మెలిదిప్పవగలిగాడు.

జీవిత కారణానికి కార్యమైన మరణాన్ని రమణీయంగా ముమ్మారు స్పర్శించడానికి ముందు మొత్తం పాత్రలన్నిటినీ తదభిముఖంగానే నడపటం ఒక కళగానే భావించవచ్చు.

సుఖంగా బ్రతకగల శ్రీనివాస మూర్తిని అసలు చూపకుండా ఆ ప్రాణి అయినా హాయిగా బ్రతుపుతున్నదేమో అనిపించకపోదు.

రచయిత ఒకసందర్భంలో కవితాధాయలు కురిపించి, మరొకచోట సిద్దాంత వివరణ చేస్తాడు అటువంటి దానిలో కొందరికి మొదటిదీ, కొందరికి రెండవదీ జీర్ణం కాకపోవచ్చు. అందరికీ అన్నీ జీరమవుతాయా.

అయినా రచయిత మరీ విపాదపూరితంగా గాకకొంత కొంత సుఖాన్ని కూడా "ఔషధప్రాయంగా" కాక ఫలహార ప్రాయంగా అయినా యిస్తూ మరొక నవల అందివ్వడానికి యత్నించడం అవశ్యం ఈ రచయిత వృద్ధిలోకి రాదగ్గవాడు భవిష్యత్తున్నది— అని అనడం పెద్దలమనుకునే వారికి తగునేమో కాని నేనుమాత్రం మరో కొత్తపుస్తకం ఇస్తాడు అని ఆశతో ముగిస్తాను.

కోళ్ళపెంపకం

(4 వ పేజీ తరువాయి)

మేపిన తర్వాత మొదట దొడ్డిలోని పిల్లల బరువు 2 89 పౌన్లు, రెండవ దొడ్డిలోని పిలల బరువు 2,58 పౌన్లు మూడవ దొడ్డిలోనివాటి బరువు 2,59 పౌన్లు. నాల్గవ దొడ్డిలోనివాడి బరువు 2 56 పౌన్లు ఉన్నది

అన్ని రకాల ఆహారాలలోకి కృత్రిమ వైటమిన్ ఆహారం శ్రేష్ఠమైనగి చౌక అయినది అని తేలింది అంతకాకుండా ఈ ఆహారం విస్తారంగా అందుబాటులో ఉన్నది.

అసలు ఇండియాలో 10 వారాల కోడిపిల్లలు సగటు బరువు 1 1/2 పౌన్లు మాత్రమే. కాగా ఈ ప్రయోగానికి ఉపయోగించిన అర్బర్ ఏకర్ వైట్ రాక్స్‌మిక్స్ జాతి కోడిపిల్లలు (10 వారాల) సగటు బరువు 4 పౌన్లు 2 ఔన్సును

అమెరికా జాతి కోళ్లు

అమెరికా మీట్ జాతి కోళ్లను ఆంధ్రప్రదేశ్‌లో మూడు పెద్ద కోళ్ల కేంద్రాలలో ప్రవేశపెట్టారు. వీటికి ఇతరచోట్లకూడా మంచి గిరాకీ ఏర్పడింది ప్రతి కోడిమీద ఒకరూపాయి లాభం ఉండగలదని అంచనా వేశారు.

టి. సి ఎం. నరఫరా చేసిన వాటిలో రాంజేంద్రనగర్‌లో బ్రాయిలర్‌కోళ్ళపెంపకంలోతిరుగా ప్రయోగాలు జరిగినవి రిబిఫ్లావిన్ వంటి కృత్రిమ వైటమిన్ ఆహారంలో పెరిగిన కోళ్లు ఇంకా 25,000 దాకాఉండగలవని అనుకొంటున్నారు. ఇంకా చెరకుపిప్పి చేరుసెనగపొట్టు,రంపపు పొట్టు, ఎండు ఆకులుకూడా కోళ్ళ ఆహారం తయారుచేయటానికి ప్రయోగాలు జరుగనున్నవి

ఇండియాలో ప్రప్రథమంగాచేపిన ఈ ప్రయోగంవల్ల శ్రేష్ఠమైన కోళ్ళ ఉత్పత్తిని మేలుజాతి పిల్లలు, మంచి ఆహారం, మంచి పోషణ, దక్కని కోళ్ళగృహాలు అత్యావశ్యకమైన విషయాలని తేలింది.

ఊహా సదస్సులో సామాన్యుని సందేహాలు

ఈ దేశం బాగుపడుతుందా?

శ్రీరంగనీతులు చెప్పేవారేకాని, దేశంకోసం పాటుపడేవాళ్లు ఈనాడు ఎంతమంది వున్నారు?" అని ప్రశ్నించి అయిన బాగుకున్నాడు.

జనంలో అసక్తి పెరిగింది అంతా శ్రద్ధగా "బాగుంది, బాగుంది"అంటూ మరింత ముందుకు జరిగారు.

ఓర్పు అవసరం

ఆ తర్వాత టైగర్‌పిల్ల అని పిలవబడే కుమారి విశ్వవీణ ఇట్లా మాట్లాడింది:

"దేశం బాగుపడదు" అనుకొనడం మూర్ఖత్వం అట్లా ఆలోచించే వారంతా నిరాశావాదులు. ఎందుకూ పనికిరానీ నిష్ప్రయోజకులు. అసలు స్వాతంత్ర్యం ఎంత కష్టపడి సంపాదించామో, ఎట్లా సంపాదించామో ఒక్కసారి ఆలోచించుకుంటే, ఆ స్వాతంత్ర్యాన్ని నిలుపుకొనడానికి మనం ఎంతగా త్యాగంచేయాలో, ఎంత ఓర్పు వహించాలో అర్థమవుతుంది. ఎక్కడో ఏదో అన్యాయం జరిగిందని, ఏదో లోపంవుందని, దేశం బాగుపడుతుందా? అని ప్రశ్నించడం ఏమంత తెలివైన ప్రశ్న?" అంది.

అసంతృప్తికి కారణం దారిద్ర్యం

తర్వాత నారాయణరావు లేచి మైక్ ముందు నిలబడి "ఇంత అసంతృప్తికి కారణం దారిద్ర్యం. దారిద్ర్యం పోవాలంటే దేశంలోవున్న సంపదను సమాజపరం చేయాలి. ఉన్నవారు లేనివారు మధ్య వున్న అగాధాలను పూడ్చాలి. దీనికి సహృదయం, చొరవ, కావాలి. ఇవి లేవు, ఇవి లేకుండా దేశంబాగుపడదు"అన్నాడు

ఆ మాటలకు కొందరు ఈలలు వేశారు.

ముందు విజ్ఞానం పెరగాలి

ఆ తర్వాత మరొ అబ్బాయి వచ్చి "లక్ష చెప్పండి. దేశం బాగుపడాలంటే ముందు దేశంలో విజ్ఞానం పెరగాలి, విజ్ఞానం పెరగాలంటే అందరూ చదువుకోవాలి. అట్లా విద్యా సౌకర్యాలు పెంపొందినవనాడు, అందరూ చైతన్యవంతు లవుతారు. ఎక్కడ ఏమి ఘోరం జరిగినా ప్రభుత్వ యంత్రాంగం దెబ్బతిన్నా, తుప్పు పట్టినా చైతన్యం చెందిన ప్రజలు మేల్కొని ఒక దులుపు దులుపుతారు" అన్నాడు.

పత్రికలు మేల్కొనాలి

ఈసారి కుమారి మేఘమాల లేచి "ఎక్కడ చూసినా లంచం, సోమరితనం, స్వార్థం, ఎక్కువైపోయాయి. ప్రజల్లో చైతన్యం రావాలంటే విద్య పెరగాలి. అది జరగడానికి కాలాటైమ్ పడుతుంది కనుక ముందు పత్రికలు ఈ పనికి పూనుకొనాలి. అసలు దేశంలో ఏదైనా అన్యాయం జరిగినా, ప్రభుత్వం అవక తవకలుగా నడిచిన, పత్రికలు నిద్రపోతున్నాయను మాట. కనుక ప్రజల పాక్షికులకోసం, పత్రికలు కావాలి. మంచి పత్రికలు లేనిదే దేశం బాగుపడదు." అని ఆమె నిష్కర్షగా మాట్లాడింది.

నీతి లేదు

ఈసారి కామ్రేడ్ కమలాకరరావు లేచి "ఈ దిబ్బ పత్రికలూ, ఈ దిబ్బ ప్రభుత్వం వున్నంతకాలం దేశం బాగుపడడం కల్ల. నీతిలేదు,న్యాయం లేదు. 'నా' అని వ్రతికేవాడు పని చేసినంతకాలం దేశం ఏంకాను?" అన్నాడు, "కూర్చో", "కూర్చో" అని సభలో కొంచెం గందరగోళం జర్గిందికాని అంతలోనే అధ్యక్షులు సర్దుకొని

శ్రీ పి. వి. రత్నం

బాటు చేశారు. ఆ విద్యార్థి ఇంకా మాట్లాడితే సభ రసాభాస అయ్యేదని కొందరనుకున్నారు.

చిన్నచిన్న విషయాలు

ఆ తర్వాత భావకవి భానుమూర్తి తన కళ్ల జోడు సర్దుకొని "చిన్నచిన్న విషయాలకు కీచులాడుకొని, కమనీయమైన కాలాన్ని బంగారు లాంటి బ్రతుకుని ఎందుకు దుఃఖమయం చేసుకుంటారు? చూడవలసింది సుహృద్భావం. మనకు కావలసినంత నీరు వుంది., గాలి వుంది. విశాలమైన భూములున్నయ్. వెన్నెలవుంది." అని ఇంకా ఏవో చెప్పబోతూ వుంటే "ఏడ్చావులే" అవు నీ పాడు కవిత్వం అంటూ విల్లి కూతలు విన్పించాయ్. అటు ప్రక్కగా ప్రిన్సిపాల్ రావడం చూచి గగ్గోలు కునుకు తీసింది.

నియంత కావాలి

ఆ తర్వాత కుమారి ఇందిరాదేవి లేచి "ఇవన్నీ శుష్కవాదాలు.మనకు సరైన ప్రతినిధులు లేరు ఉద్యోగులు ఉత్సాహంగా పనిచేద్దామంటేజీతాలు తక్కువ. జీతాలు పెంచమంటే ప్రభుత్వం పెంచదు.కంట్రాక్టర్లు చూస్తుందగానే బాగు పడుతున్నారు. వ్యాపారస్తులు బాగుపడుతున్నారు. ఇక బాధపడేది పేదవారు. మధ్యతరగతి కుటుంబాలు వారు. అందుకనే ఈ ప్రభుత్వం, యీ ఎన్నికలూ, యీ ప్రజాస్వామ్య పద్ధతులూ పోవాలి. దేశాన్ని పటిష్ఠమైన పద్ధతుల్లో నడిపేందుకు ఒక సమర్థుడైన నియంత కావాలి. యీ ప్రజలు మన నాయకులు అ తూటాలకు, అకొరడాలకుగాని సరిగా జీవించరు" అంది.

కుళ్లును క్షాళనం చేయాలి

కాలేజిలో ప్రతిపక్ష నాయకుడు భాస్కరరావు లేచి మైక్‌ముందు నిలబడగానే ముందుగానే హర్షధ్వనులు మిన్నుముట్టాయ్ "దేశంబాగుపడదు" అని అనుకొనడం నిరాశావాదం అని పింటుకుంటుంది. దేశం ఎందుకు బాగుపడదు! బాగుపడుతుంది, దానికి మీరూ, నేనూ, అందరూ చేయవలసింది యీ ప్రభుత్వాన్ని దించివేయడం. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరచడం. అలాంటి ప్రభుత్వం భూసంస్కరణలు సత్వరం తీసుకొనివచ్చి సమాజంలో వున్న కుళ్ళును క్షాళనం చేయడానికి వెంటవెంటనే చర్యలు తీసుకోవాలి. పేదవారికన్నీరు తుడవడానికి, మధ్యతరగతి ప్రజల మూగవేదన రూపుమాపడానికి ముందుగా దేశంలోవున్న పెద్దపెద్దపరిశ్రమలను, బ్యాంకులను, జాతీయం చేయాలి. అందరూ కష్టపడాలి. ఒకరి చెమటతో, రక్తంతో మరొకరు కులకడం పోవాలి. కష్టానికి తగ్గ ఫలితం పొందేలా ప్రభుత్వం చట్టాలు మార్చాలి బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతం, ముతాల గూడు పుఠాణీలు అకి, ముందు సమాజంలో హెచ్చు తగ్గులు తగ్గించడానికి మేధావుల కమిటిని వేయాలి. మేధావులు మూలసున్నంతవరకూ ప్రజాస్వామ్యం అంతా ఒట్టి బూటకం. ఒక వైపున ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయ్. మరో వైపున నిరుద్యోగం పెరిగిపోతుంది. ఏమీ చేతకాని వాళ్ళు ఎంతకాలం పదవిలోవున్నా శూన్యం" అని ఆవేశంగా మాట్లాడాడు. మళ్ళీ చప్పట్లు.

డబ్బులేదు

నాటకాలల్లో హాస్యపాత్రలుధరించే దీక్షితులు పచ్చి "దేశం బాగుపడుతుందండీ, మీరు తొందర పడితే ఎట్లా అయిన మనకర్మకు ఎవరు తొలగిస్తారు? ఇదంతా మనం ఏనాడో చేసుకున్న పుణ్యఫలితం. అయినా అంతా భగవంతుని చేతుల్లోవుంది. మనం నిమిత్త మాత్రులం. ఒకవేళ ఏమైనా చేద్దామను కున్నా రాజకీయ రంగంలోకి ఉరకాలి, రాజకీయాల్లో తిరగాలంటే డబ్బు వుండాలి డబుకలేనివాడు ఏమీ చేయలేడు కన్నుడబ్బు వున్నవాడు అన్నిలాభాలూ పొందుతున్నాడు డబ్బు మనకు లేదు కనుక మనం ఏమీ చేయలేం మనం ఏమి చేయలేం కనుక దేశం బాగుపడదు. దేశంబాగుపడి చచ్చేది లేదు కనుక మనం ఇట్లా కాలాన్ని దుర్వినియోగం చేసుకొనడందేనికి?అన్నాడు సభలో ఒకటే నవ్వులు.

ధర్మ బుద్ధి

కుమారి మేరి గ్రేస్ వచ్చి "మనిషిలో పాపభీతి లేదు మనిషిలో ధర్మబుద్ధి లేనప్పుడు సమాజం బాగుపడదు అందుకే ముందు మనం మారాలి మనం మారకుండా, ఇతరులకు ఏదో చేస్తున్నారని అనుకొనడం దేనికి? మనం ఏ దైనా మంచి పని చేసి, అవతలివారిని విమర్శించడం మంచిది అయినా చెప్పడం తేలిక" అంది. "మ్యావ్ మ్యావ్" అని కొందరు విద్యార్థులు కేకలు వేశారు కాని, ఆమాటల అర్థం నాకు బోధపడలేదు.

అప్పులు, జబ్బులు

అభ్యుదయ యువరచయిత శర్మ ముందు తీవిగా నిలబడి "సమాజంలో నేడు ప్రధానంగా చూస్తున్న వి అప్పులు, జబ్బులు...." అని ఇంకా ఏవో చెప్పబోతుంటే "ప్రాసకోసం ప్రాకులాడుతున్నావ్" అని ఎవరో కేకవేశారు. "క్షమించండి....నా ఉద్దేశ్యం...." అని ఏదో అనబోయాడు కాని పిలుకు ప్రారంభమైంది. గొంతు సవరించుకొనే లోపలో మళ్ళీ ఇకిలింపులు, సకిలింపులతో, వున్న మూడునిమిషాల టైమ్ అయిపోయిందని అధ్యక్షులు 'బెల్' మ్రోగించారు. 'పాపం' అని నేను మాత్రం జాలిపడ్డాను.

ప్రభుత్వం అన్నీ చేస్తోంది

యమ్. ఎల్. ఏ గారి అమ్మాయి కుమారి కమలాదేవి "ప్రధానంగా మనం చూడవలసింది దేశంలోవున్న పరిస్థితులు, ఏపని చేద్దామన్నా ప్రభుత్వానికి డబ్బుకొరతగా వుంది .... అక్కడకూ ఎన్నో ప్రాజెక్టులు నిర్మిస్తోంది రోడ్లు వేస్తోంది. ప్రణాళికలు సి